క్లుప్తంగా

అవినీతి నిర్మూలనకు కృషి చేయాలి



డిచ్‌పల్లి: అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పవర్‌గ్రిడ్ (మిట్టాపల్లి) డీజీఎం ప్రభాకర్ పిలుపునిచ్చారు. మండలంలోని మిట్టాపల్లి పవర్‌గ్రిడ్ సంస్థ ఆధ్వర్యంలో జాగరణ అవగాహన వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం మాట్లాడుతూ.. అవినీతిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. సంస్థ మేనేజర్లు చంద్రమౌళి, వెంకట కిషోర్‌రెడ్డి, సూర్య, డిప్యూటీ మేనేజర్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి



సిరికొండ: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమని ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ అన్నారు. మండలంలోని తూంపల్లి గ్రామంలో పలువురు బీఆర్‌ఎస్‌లో బుధవారం చేరారు. వారికి జగన్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. జెడ్పీటీసీ మాన్‌సింగ్, ఎంపీపీ సంగీతరాజేందర్, వైస్ ఎంపీపీ రాజన్న, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పిచ్చి మొక్కల తొలగింపు



సాక్షి ఎఫెక్ట్..

సిరికొండ: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో విద్యుత్ స్తంభానికి తీగలకు చుట్టేసిన పిచ్చి మొక్కలను ట్రాన్స్‌కో అధికారులు తొలగించారు. విద్యుత్ స్తంభంపై పిచ్చి మొక్కలు చుట్టిన సమస్యపై సాక్షిలో బుధవారం 'పొంచి ఉన్న ప్రమాదం' పేరిట కథనం ప్రచురితమైంది. కథనానికి స్పందించిన ట్రాన్స్‌కో సిరికొండ సెక్షన్ ఏఈ చంద్రశేఖర్, లైన్ ఇన్‌స్పెక్టర్ బాలచంద్రం తీగలపై అల్లుకున్న పిచ్చి మొక్కలను తొలగించారు.

కఠిన చర్యలు తీసుకోవాలి



సుభాష్‌నగర్: మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడికి పాల్పడిన కాంగ్రెస్ కార్యకర్తపై కఠిన చర్యలు తీసుకోవాలని మేయర్ దండు నీతూకిరణ్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం అదనపు కలెక్టర్ యాదిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నీతూకిరణ్ మాట్లాడుతూ.. హింసా రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ మేయర్ ఆకుల సుజాత, బీఆర్‌ఎస్ నాయకులు, కార్పొరేటర్లు సిర్ప రాజు, బొబ్బిలి మురళీ, రంగు సీతారాం, శివచరణ్, సాధు సాయివర్ధన్, సిర్ప సువర్ణ, పుప్పాల లావణ్య, రంగు అపర్ణ, నిచ్చెంగ్ కృష్ణ, పాల్తీ రవికుమార్, మాదాని శ్రీధర్ పాల్గొన్నారు.

మరోసారి బీఆర్‌ఎస్ రావాలి



నిజామాబాద్‌అర్బన్: తెలంగాణలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలు, ఉపాధ్యాయ ఉద్యోగుల జీవితాల్లో పెను మార్పులు తెచ్చి, జీవన ప్రమాణ స్థాయిని పెంచిందని, మరోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి రావాలని మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి అన్నారు. నగరంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సౌకర్యాలు కల్పించిందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకొని మూడు డీఏలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నాయకులు మోహన్‌రావు, వీరమల్ల నర్సింగరావు, సముద్రాల రాములు పాల్గొన్నారు .

ఎన్నికల కమిషనర్‌కు ఘన స్వాగతం

సుభాష్‌నగర్: రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథికి జిల్లాకేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, సీపీ కల్మేశ్వర్, డీపీవో జయసుధ బుధవారం పుష్పగుచ్ఛాలు అందజేసి, ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా
- నిజామాబాద్ నగరంలో వివిధ వర్గాల ఆత్మీయ సమ్మేళనాలు



సమావేశంలో మాట్లాడుతున్న గణేశ్‌గుప్తా



పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో బిగాల గణేశ్‌గుప్తాను సన్మానిస్తున్న సంఘ ప్రతినిధులు

నిజామాబాద్‌నాగారం: నగరంలో చేపట్టిన అభివృద్ధిని చూసి, బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేయాలని అర్బన్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని హౌసింగ్‌బోర్డ్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. రాష్ట్రంలో దివ్యాంగుల కోసం అమలు చేస్తున్న పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు.దివ్యాంగులకు రూ.6000 పింఛన్ ఇవ్వాలని సీఎం కేసీఆర్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. మేయర్ నీతూకిరణ్ , నాయకులు శేఖర్, మురళి, నారాయణ, పంచారెడ్డి సూరి, ముచుకుర్ నవీన్, వెల్డింగ్ నారాయణ, ముత్యాలు, భైఖాన్ మదు, రాజేంద్ర ప్రసాద్, శివచరణ్, ఎర్రం గంగధర్, చంద్రకళ, చాంగుబాయి పాల్గొన్నారు.

ఇంటింటికీ బీఆర్‌ఎస్ ప్రచారం

నగరంలోని పాటిగల్లీ, జెండాగల్లీ, కోటగల్లీ, గోల్ హనుమాన్ కాలనీలలో బుధవారం ఎమ్మెల్యే గణేశ్ గుప్తా ఇంటింటికీ బీఆర్‌ఎస్ ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి, నగరం మరింత అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. నాయకులు గజ్జెటి వెంకట నర్సయ్య, యెనుగందుల మురళి, సత్యపాల్, పుండ్ర నరేష్‌రెడ్డి, హన్మాండ్లు, పబ్బాసాయి ప్రసాద్, కార్పొరేటర్ సిరిగాధ ధర్మపురి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక..

నగరంలోని గోల్ హనుమాన్ వైశ్య సంఘం అధ్యక్షుడు, జెండా బాలాజీ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చిన్న గంగారాం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా గులాబీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాల్యల గోవర్ధన్, 500 మంది సీపీఎం కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు.

పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం

నగరంలో బుధవారం 18తర్పల పద్మశాలి సంఘాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా హాజరై, మాట్లాడారు. నగరంలో ప్రతి పద్మశాలి కుల సంఘానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు.

మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం

నగరంలోని అహ్మద్‌పుర కాలనీలో బుధవారం రాత్రి మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా హాజరై, మాట్లాడారు. మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన ప్రభుత్వాన్ని పోగొట్టుకోవద్దు

- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- బర్ధిపూర్‌లో మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయక్‌పోడు కులస్తులు

డిచ్‌పల్లి: రూరల్ నియోజకవర్గంలో గత 70 ఏళ్లలో జరగని అభివృద్ధిని కేవలం తొమ్మిదన్నర ఏళ్లలోనే చేసి చూపించిన ఇంత మంచి ప్రభుత్వాన్ని పోగొట్టుకోవద్దని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్ శివారులోని బృందావన్ గార్డెన్స్‌లో బుధవారం మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి బాజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సీతాదేవీ మున్నూరుకాపుల ఆడబిడ్డ అని, సాక్షాత్తు మానవరూపంలో జన్మించిన శ్రీరాముడు మున్నూరుకాపుల అల్లుడని తెలిపారు. ఇంత గొప్ప వంశస్తులమైన మనం ఐకమత్యంగా ఉండాలన్నారు. జిల్లాలో ఏకైక బీసీ ఎమ్మెల్యేను తానేనని ఈ బీసీ బిడ్డను మీరంతా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించి, బతికించుకోవాలని కోరారు. ఈసారి గెలిస్తే, మంత్రినయ్యే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ రూరల్ ఇన్‌చార్జి వీ.గంగాదర్‌గౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్, మున్నూరుకాపుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవన్న, జిల్లా అధ్యక్షుడు, జెడ్పీటీసీ జగన్, జిల్లా నాయకులు పట్వారి లక్ష్మణ్, బాజిరెడ్డి రమాకాంత్, నరాల సుధాకర్, బూస ఆంజనేయులు, దాసరి లక్ష్మీనర్సయ్య, ఒడ్డెం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. ఇందల్వాయి మండలంలోని నాలుగు మున్నూరుకాపు సంఘాలు బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశాయి. నల్లవెల్లి గ్రామానికి చెందిన ప్రైవేటు పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి. చిన్నారులను బాజిరెడ్డి గోవర్ధన్ దంపతులు అభినందించారు.

విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ ఆత్మీయ సమ్మేళనం

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని జీ కన్వెన్షన్‌లో బుధవారం విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ హాజరై, మాట్లాడారు. సీఎం కేసీఆర్ కులవృత్తులను ఆదుకోవడానికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారి, ప్రొఫెసర్ జయశంకర్ సార్‌లకు నివాళులర్పించారు. విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యప్రకాష్, యాదోజు శ్రీనివాసచారి, అల్వాల సీతాపతి, విశ్వరోజు లక్ష్మణ్‌చారి, మంచిర్యాల సుధాకర్, నరాల సుధాకర్, ఏజీదాస్, ప్రభాకర్, శ్రీనివాస్, జగదీశ్వర్, నరేందర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

డిచ్‌పల్లి మండలంలోని మెంట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు బీజేపీ కార్యకర్తలు బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. చింత శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అంబర్‌సింగ్, బోధునం నవీన్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు కార్యకర్తలే పట్టుకొమ్మలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్)కు కార్యకర్తలే పట్టుకొమ్మలని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. మండలంలోని మంచిప్పకు చెందిన ఆదివాసి నాయక్‌పోడు కులస్తులు సర్పంచి సిద్దార్థ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి బాజిరెడ్డి గోవర్ధన్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందుతున్నాయన్నారు. నాయకులు అజీమ్, శ్రీనివాస్‌రావు, ముత్యంరెడ్డి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

బీజేపీకి అధికారమిస్తే బీసీ సీఎం



సమావేశంలో మాట్లాడుతున్న సూర్యనారాయణగుప్తా..



నగరంలో ప్రచారం చేస్తున్న ధన్‌పాల్ దంపతులు

సుభాష్‌నగర్: రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే బీసీ అభ్యర్థిని సీఎంగా చేస్తామని, బీసీలు బీజేపీకి అండగా నిలవాలని నిజామాబాద్ అర్బన్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా పేర్కొన్నారు. బీసీలంటే సీఎం కేసీఆర్‌కు చులకన అని, మున్నూరుకాపు, ముదిరాజ్‌లకు ఎల్లవేళలా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. నగరంలో బుధవారం మున్నూరుకాపు, ముదిరాజ్ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం వేర్వేరుగా నిర్వహించారు. కార్యక్రమాలకు ధన్‌పాల్ ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. మున్నూరుకాపు, ముదిరాజ్‌లకు ఎల్లప్పుడూ అండగా నిలబడ్డానని, తమలో ఒకడిగా ఉన్నానని, ఒక్కసారి అవకాశమివ్వాలని పేర్కొన్నారు. కేసీఆర్ బీసీ బంధు పేరుతో యావత్ బీసీ ప్రజానీకాన్ని మోసం చేశారని గుర్తు చేశారు. ముదిరాజ్‌లకు ఒక్క టికెట్ ఇవ్వకుండా బీఆర్‌ఎస్ మోసం చేసిందన్నారు. ట్రస్ట్ ద్వారా అన్నివర్గాల ప్రజలకు సేవా కార్యక్రమాలు అందిస్తున్నానని తెలిపారు. కార్పొరేటర్లు న్యాలం రాజు, పంచరెడ్డి లింగం, సుక్క మధు, బంటు వైష్ణవి రాము, పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, నాయకులు బస్వాపురం బాల్‌రాజ్, కరాటే రమేష్, సత్యనారాయణ, రాధాకిషన్, మఠం పవన్, సాయిలు, మల్లేష్, నర్సింగ్, చిన్నకారి నరేష్, శీల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నగరంలో బీజేపీ ప్రచారం..

నగరంలోని 28వ డివిజన్‌లో కార్పొరేటర్ ఇల్లెందుల మమతా ప్రభాకర్ ఆధ్వర్యంలో ధన్‌పాల్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా డివిజన్‌లో ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ధన్‌పాల్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ అభ్యర్థి తనపై ఎన్ని ఆరోపణలు చేసినా.. ప్రజలు ఓటు రూపంలో సమాధానం చెప్తారన్నారు. ఇందూరు ప్రజలే తనకు శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు. ఆయన సతీమణి మణిమాల, నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన ఎన్‌ఆర్‌ఐ..

నగరంలోని 48వ డివిజన్ యువ నాయకుడు ఎన్‌ఆర్‌ఐ చిలుక అర్జున్, అతని అనుచరులు బుధవారం బీజేపీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ధన్‌పాల్ కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అర్బన్‌లో ధన్‌పాల్ గెలుపు కోసం ప్రతి ఓటరును కలుస్తానని, కాషాయజెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తంచేశారు. నాయకులు వివేక్ వర్ధన్, ఆనంద్, అరవింద్, రంజిత్, ప్రశాంత్, అజయ్, సందీప్ పాల్గొన్నారు.

నియామకం

'హ్యూమన్ రైట్స్' స్టేట్ మెంబర్‌గా..



మహేష్‌కుమార్

నిజామాబాద్‌నాగారం: హ్యూమన్ రైట్స్ యాంటి క్రైమ్ అసోసియేషన్ జాతీయ చైర్మన్ బోడ రాకేష్ నాయక్ ఆదేశాల మేరకు స్టేట్ మెంబర్‌గా నిజామాబాద్‌కి చెందిన పుల్లం మహేష్‌కుమార్ నియమితులయ్యారు. ఈసందర్భంగా బుధవారం రాకేష్‌నాయక్‌కి మహేష్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా ప్రసాద్



పటేల్ ప్రసాద్

సుభాష్‌నగర్: భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) రాష్ట్ర కార్యదర్శిగా పటేల్ ప్రసాద్‌ను పునర్నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాశ్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. తన సేవలు గుర్తించి మరోసారి రాష్ట్రస్థాయి బాధ్యతను అప్పగించిన అధ్యక్షుడు భానుప్రకాష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎంపీ బండి సంజయ్, జాతీయ నాయకులు తరుణ్ చుగ్, సునీల్ బన్సాల్, యెండల లక్ష్మీనారాయణకు ప్రసాద్ ధన్యవాదాలు తెలియజేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



కిషోర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న సంఘ ప్రతినిధులు

నిజామాబాద్‌నాగారం/ఖలీల్‌వాడి: నగరంలోని టీఎన్జీవోఎస్ భవన్‌లో బుధవారం ఎస్ఎస్‌ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మారయ్య గౌడ్, జిల్లా గౌడ యువజన సంఘం మాజీ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, చెరుకు లక్ష్మణ్ గౌడ్, ఆధ్వర్యంలో గౌడ యువజన సంఘాల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు జిల్లా గౌడ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా పుట్టనాతి కిషోర్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా నిఖిల్‌గౌడ్, శంకర్‌గౌడ్, నరేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా విపుల్ గౌడ్, జిల్లా కార్యదర్శులుగా మణిగంటి నరేష్‌గౌడ్, మహేష్ కుమార్‌గౌడ్, కోటగిరి కృష్ణగౌడ్, నగర ప్రధాన కార్యదర్శిగా శ్రావణ్‌గౌడ్, కార్యదర్శిగా నవీన్‌గౌడ్, మాక్లూర్ మండల అధ్యక్షుడిగా కిష్టాపురం భవిత్‌గౌడ్, చందూర్ మండల కార్యదర్శిగా మక్కల సాయగౌడ్, నిజామాబాద్ రూరల్ మండల అధ్యక్షుడిగా బొడిగె శ్రీధర్‌గౌడ్, డిచ్‌పల్లి మండల అధ్యక్షుడిగా సాయి ప్రమోద్, నవీపేట్ మండల అధ్యక్షుడిగా భానుచందర్‌గౌడ్, సిరికొండ మండల అధ్యక్షుడిగా అరుణ్‌రాజ్‌గౌడ్‌లను ఎన్నుకున్నామన్నారు. జిల్లా గౌడ యువజన సంఘం యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా తీర్మానం



ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో ఎంపీపీ రమేష్ నాయక్, వైస్ ఎంపీపీ అంజయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చెలివెరీ దాసు ఎంపీటీసీ అశ్విని శ్రీనివాస్, సర్పంచ్ విజయ్ ఆధ్వర్యంలో పెరిక సంఘ సభ్యులు బుధవారం రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు వచ్చే ఎన్నికల్లో మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు ఏకగ్రీవ తీర్మానం చేశారు. నాయకులు రఘు, కుమార్, ఉప సర్పంచ్ నవీన్‌గౌడ్ పాల్గొన్నారు

నిజామాబాద్‌రూరల్: రూరల్ మండలంలోని లింగి తండా గ్రామస్తులు బుధవారం రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతూ తీర్మానం చేశారు. అనంతరం తీర్మాన పత్రాన్ని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు అందజేశారు. సర్పంచ్ అరుణసాయిలు, ఎంపీపీ అనుషప్రేమ్‌దాస్, జెడ్పీటీసీ సుమలత గోపాల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ స్వామి, వైస్ ఎంపీపీ సాయిలు, గోపాల్‌నాయక్ పాల్గొన్నారు.

రూరల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



సిరికొండ: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఈసారి కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన నాయకపోడు, యాదవ, ఎస్సీ మాదిగ సంఘాలకు చెందిన 150 మంది కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ లింబాద్రి, నవీన్, బాలయ్య, రంజిత్, సురేందర్, సంజీవ్, నితీష్, గంగాధర్, సాగర్, భానుచందర్, రాజేందర్, సంతోష్, చిన్నకొండయ్య, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి హరిజన వాడ పెద్ద సంఘం కుల పెద్దలు కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ రూరల్ అభ్యర్థి భూపతిరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు నవీన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

వినాయక ఆలయాల్లో ప్రత్యేక పూజలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని పలు గణపతి ఆలయాల్లో బుధవారం సంకష్టహర చతుర్థి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సర్వజనిక్ గణేష్ ఆలయం, రఘునాథ చెరువు ప్రాంతంలోని మహా గణపతి ఆలయం, ధర్నాచౌక్‌లోని శ్రీ శుభం కరోతి కల్యాణ గణపతి ఆలయం, బోర్గాం(పి) మహా గణపతి ఆలయం, హౌసింగ్‌బోర్డు కాలనీ సాయిబాబా మందిరం, గాయత్రీనగర్‌లో సిద్ధివినాయక ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,200	వెండి (కిలో)	76,000
22 క్యారెట్స్	57,350		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	50	75	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	60	గోబిపువ్వు	40	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	50	70	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	భగవంత్ కేసరి(తెలుగు)-1.30,4.30, 7.30, 10.30
స్క్రీన్-2	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-10.20 4.30 లియో(తెలుగు)-1.25,7.30,10.35
స్క్రీన్-3	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)- 1.25 7.30,10.30 మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	తేజస్(హిందీ)-12.45 లియో(తెలుగు)-3.25,10.15 టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-6.50
స్క్రీన్-2	మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-1.35 తేజస్(హిందీ)-4.40,7.20,10.00
స్క్రీన్-3	లింగోచ్చా(తెలుగు)-12.40 భగవంత్ కేసరి(తెలుగు)-3.40 మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-7.05 దీమహి(తెలుగు)-10.10
స్క్రీన్-4	ఒక్కడే-1(తెలుగు)-1.15 టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-3.55 ఓట్(తెలుగు)-7.20 భగవంత్ కేసరి(తెలుగు)-10.20
దేవి	టైగర్ నాగేశ్వర్‌రావు(తెలుగు)
నటరాజ్	మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	లియో(తెలుగు)

సంక్షిప్తం

విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేత



డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ (ఇందూరు) ప్రతినిధి రామ్మోహన్ పెన్నులు, బిస్కెట్ ప్యాకెట్లు, కంపాస్ బాక్సులు అందజేశారు. సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, రాజశేఖర్, రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ సభ

ధర్పల్లి: మండల కేంద్రంలో బుధవారం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. భూమి భుక్తి విముక్తి కోసం సాగిన పోరాటంలో అమరులైన వీరులకు జోహార్లు అర్పించారు. నాయకులు భాస్కర్, ఊశన్న, కార్యదర్శి సంతోష్, గంగాధర్, పోతారెడ్డి, లచ్చారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనానికి తరలిన విశ్వబ్రాహ్మణులు



సిరికొండ: డిచ్‌పల్లిలో బుధవారం నిర్వహించిన విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనానికి గడ్కోల్‌కు చెందిన విశ్వబ్రాహ్మణులు తరలివెళ్లారు. సంఘ పెద్ద మనుషులు దడిగె రమేష్, బాలరాజు, ఈశ్వర్, రవి, లింబాద్రి, బాలకిషన్, రాజబాబు, లక్ష్మణ్, రాజేశ్వర్, తిరుపతి, రవి ఉన్నారు.

జీవాలకు టీకాలు

సిరికొండ: మండలంలోని కొండాపూర్ గ్రామంలో బుధవారం గొర్రెలు, మేకలకు పీపీఆర్ వ్యాధి టీకాలను మండల పశు సంవర్ధక శాఖ అధికారి బాబురావు వేశారు. పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, వీఎస్ఏలు శ్రీనివాస్, చంద్రశేఖర్, సిబ్బంది సతీష్, మమత, పెంపకందారులు పాల్గొన్నారు.

జీజీహెచ్ గైనకాలజీ విభాగాధిపతి ఉద్యోగ విరమణ

ఖలీల్‌వాడి: నగరంలోని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ నీలిమాసింగ్ స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ఈసందర్భంగా జీజీహెచ్‌లో వారికి బుధవారం ఆస్పత్రి సిబ్బంది సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా దేవులపల్లి జయంతి

నిజామాబాద్ సిటీ: నగరంలోని స్వర సౌరభం కార్యాలయంలో బుధవారం పాటల పాలవెల్లి దేవులపల్లి కృష్ణశాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణశాస్త్రీ చిత్రపటానికి అష్టావధాని డాక్టర్ గణపతి అశోక వర్మ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కృష్ణశాస్త్రీ సంగీత విభావరిలో పద్య వైభవాన్ని వివరించారు. సముద్రాల రాములు, నాగరాజశర్మ, మాధురీ, సంస్థ అధ్యక్షుడు అయాచితం నాగరాజశర్మ, ప్రముఖ కవి వీపీ చందన్ రావు, గాయకులు భాస్కర శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.